
ANDHRAJYOTHY
2024 ఆంధ్రజ్యోతి
రాజన్న సిరిసిల్ల
జిల్లా వార్తలు
సోమవారం 1 జనవరి 2024



పశువైద్యం అందక రైతుల ఇబ్బందులు 8
7 వేములవాడలో భక్తుల రద్దీ
● రాజన్న సేవలో హైకోర్టు న్యాయమూర్తి

కొత్త సంబురం 2024



- హోరెత్తిన న్యూఇయర్ జోష్
- కిటకిటలాడిన బేకరీలు, బిర్యానీ పాయింట్‌లు
- వాడవాడలా యువత సందడి
- కోటి ఆశలతో 2024కు స్వాగతం

(ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల)

కొత్త సంబురంతో జిల్లా కేంద్రంతో పాటు మండల, గ్రామాల్లో పెద్ద చిన్నా తేడా లేకుండా నూతన సంవత్సర వేడుకలను హోరెత్తించారు. ఆదివారం అర్ధరాత్రి 12 గంటల తరువాత హ్యాపీ న్యూ ఇయర్ అంటూ సంతోషంగా గళమెత్తి కేరింతలు కొట్టారు. యువతీయువకులు రోడ్లపై షికార్లు చేస్తే తెల్లవారు జాము వరకు పోలీసులు నజర్ పెట్టారు.

నూతన ఆలోచనలతో సరికొత్త విధానాలతో నవ్య మార్పులు కోరకుంటూ.. రాజన్న సిరిసిల్ల జిల్లా వాసులు నూతన యేడాది 2024కు స్వాగతం పలికారు. అర్ధరాత్రి దాటిపోయేవరకు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ పండుగ వాతావరణంలో వేడుకలు జరుపుకున్నారు. రాత్రుళ్లు ఎక్కడ చూసినా కూల్‌డ్రింక్, కేక్‌లు కొనుగోళ్లతో బేకరీలు కిటకిటలాడాయి. మద్యం దుకాణాలకు అర్ధరాత్రి వరకు తెరచుకునే అవకాశం కల్పించడంతో కళకళలాడాయి. నూతన సంవత్సరం సందర్భంగా మటన్, చికెన్ కొనుగోళ్లు పెరిగాయి. చికెన్, మటన్ ధరలను పెంచి అమ్మకాలు జరిపారు. ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌ల వద్ద ప్రత్యేక సెంటర్లను ఏర్పాటు చేసి వెరైటీ, వెరైటీ చికెన్, మటన్ పదార్థాలను అమ్మకాలు జరిపారు. యువత డీజే సౌండ్ల మధ్య కాలనీల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకోని నృత్యాలు చేస్తూ గడిపారు. సిరిసిల్ల, వేములవాడ, పట్టణాలతో పాటు మండల కేంద్రాలు, గ్రామీణ ప్రాంతాల్లోనూ వయోభేదం లేకుండా వేడుకలు సంబురంగా సాగాయి.

హోం సెలబ్రేషన్స్..

కేరింతలు... కేకలు... సంబురాలు... సంతోషాలు... అంబరాన్ని తాకిన ఆనందాలు... ఎన్నో జ్ఞాపకాలను మిగిల్చి వెళ్లిన 2023 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరం వేడుకలు జిల్లాలో కుటుంబ సభ్యులతో గడుపుకోవడానికి ప్రాధాన్యం ఇచ్చారు. న్యూ ఇయర్ వేడుకలపై పోలీస్ నిఘా ఉండడంతో యువత ఈ సారికూడా కాలనీల్లో, కొన్ని కుటుంబాలు కలిసి వేడుకలకు జరుపుకున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్, పోలీసుల తనిఖీల ఇబ్బందులు అంక్షలను దృష్టిలో పెట్టుకున్న యువకులు ఫ్యామిలీలతో కలిసి సంబురాల జరుపుకోవడం గమనార్హం.

మద్యం దుకాణాల్లో బిజీ బిజీ..

జిల్లా అంతటా కొత్త సంవత్సరం సందడి జోరును పెంచుతూ మద్యం షాపులు బిజీబిజీగా మారాయి. మద్యం ప్రియులను దృష్టిలో పెట్టుకున్న ఎక్సైజ్ శాఖ ఈ సంవత్సరం కూడా మద్యం దుకాణాలను అర్ధరాత్రి దాటే వరకు అవకాశం కల్పించారు. వైన్స్‌లు అర్ధరాత్రి 12 గంటల వరకు, బార్ అండ్ రెస్టా రెంట్లు 1 గంట వరకు తెరచి ఉంచారు. కొంత కాలంగా నూతన సంవత్సర వేడుకల్లో మద్యం విక్రయాల క్రేజ్ వీపరితంగా పెరిగింది. జిల్లాలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా దాదాపు రూ 3.50 కోట్ల వరకు మద్యం వ్యాపారం సాగినట్లుగా తెలిసింది.

బిర్యానీ పాయింట్లలో ప్రత్యేక ఆఫర్లు

కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ జరుపుకున్న ధావత్‌లకు బిర్యానీ పాయింట్‌ల నిర్వహాకులు ప్రత్యేక ఆఫర్లను ఇచ్చి అమ్మకాలు జరిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంతో పాటు వేములవాడ పట్టణం, మండల కేంద్రాల్లో కూడా ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేశారు. జిల్లా కేంద్రంలో చికెన్, మటన్ కాకుండా ప్రాన్స్, ఫిష్ బిర్యాణీ ఆకర్షణగా నిలిచాయి.

బేకరీలు బిజీ.. బిజీ..

కొత్త వేడుకకు సిరిసిల్ల, వేములవాడలో బేకరీలు కేక్‌ల తయారీతో బిజీబిజీగా మారాయి. నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ అర్ధరాత్రి చిన్నపిల్లలతో పాటు పెద్దవాళ్ల వరకు కేక్‌లు కట్ చేస్తూ ఉత్సహంగా గడిపారు. జిల్లాలో కొత్త సంవత్సరం వేడుకలకే దాదాపు రూ.25 లక్షల వరకు కేక్‌ల బిజినెస్ జరిగింది. రకరకాల డిజైన్లలో తయారు చేసిన కేక్‌లు కట్ చేశారు.

తెల్లవార్లు పోలీస్‌ల పెట్రోలింగ్

నూతన సంవత్సర వేడుకల్లో యువత ఫుల్ జోష్‌గా ఉండగా పోలీసులు శనివారం తెల్లవారు జాము వరకు పెట్రోలింగ్ నిర్వహించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, త్రిబుల్ రైడింగ్ చేసిన వారిని అదుపులోకి తీసుకున్నారు. పూర్తిగా పోలీసులు ప్రత్యేక బృందాలుగా తనిఖీలు చేపట్టి, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టారు.

మధురమైన ప్రతి క్షణం.. జీవన గీతంలా..

కొత్త సంవత్సరం వచ్చేసింది. జనవరి 1న ఉదయించే సూర్యకాంతి ప్రత్యేకమైంది. గడిచిన పాత సంవత్సరాలు కొవిడ్ లాంటి విపత్తులను ఎదుర్కునే ధైర్యాన్ని ఇచ్చి వెళ్లింది. 2023 సంవత్సరం ఎన్నో అనుభవాలు ధైర్యాలను ఇచ్చి వెళ్లిపోగా కరిగిపోయిన జ్ఞాపకాల నుంచి జీవితం ఆనందమయం కావాలంటే 2024లో మధురమైన ప్రతి క్షణం ఒక జీవన గీతంలా ముందుకు సాగిపోయేలాగా కొత్త సంవత్సరంలో కొత్త లక్ష్యాలతో ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. మరింత ఉత్సాహంతో లక్ష్యాలను సాధించే దిశగా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

జోరుగా పోలీసుల తనిఖీలు



సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా వద్ద డ్రంకెన్‌డ్రైవ్ తనిఖీలు

సిరిసిల్ల, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ యువకుల హంగామాకు కళ్లెంవేస్తూ పోలీసులు తనిఖీలు జోరుగా సాగాయి. ఆదివారం రాత్రి 7 గంటల నుంచి తెల్లవారుజాము వరకు సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అడుగడుగునా తనిఖీలు నిర్వహించారు. సిరిసిల్ల టౌన్ సీఐ ఉపేందర్ ఆధ్వర్యలో అంబేద్కర్ చౌరస్తా వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేశారు. త్రిబుల్ రైడింగ్‌తో వెళుతున్న యువకుల బైక్‌లను సీజ్ చేశారు. గాంధీచౌక్, పెద్దబజార్, చేనేత చౌక్‌ల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించగా సిరిసిల్ల పట్టణంలో పెట్రోలింగ్ చేశారు.



సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా వద్ద పోలీసులు

కన్నుల పండువగా గురుపూజోత్సవం



సిరిసిల్ల అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప మహాపడిపూజ

సిరిసిల్ల రూరల్, డిసెంబరు 31: అయ్యప్ప భక్తుల శరణఘోషల మధ్య అయ్యప్ప మహాపడిపూజ మహోత్సవం, గురుపూజోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. సిరిసిల్ల పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో ఆదివారం పట్టణంలోని శ్రీధర్మశాస్త్ర సన్నిదానంకు చెందిన నంది నరేష్ గురుస్వామి 18వ శబరియాత్ర చేస్తున్న సందర్భంగా ఏర్పాటు చేసిన అయ్యప్ప పడిపూజలను దైవస్వరూపులు రాచ విద్యాసాగర్ గురుస్వామి వేదమంత్రోచ్చరణ మధ్య నిర్వహించారు. గురుస్వామి నరేష్‌తో పాటు అయన కుమారుడు నంది అక్షిత్‌కార్తికేయలతో గణపతిహోమం, శతచిత్ర స్నానం, కలశపూజ, పంచామృత అభిషేకం, హారతిలతో పాటు 18 మెట్లను పూజలను కన్నుల పండువగా నిర్వహించారు. అనంతరం విద్యాసాగర్ గురుస్వామి నరేష్‌కు గురపూజోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 18వ సారి శబరియాత్ర చేస్తున్న అనిల్‌కుమార్ దంపతులను పలువురు ఘనంగా సన్మానించి సత్కరించారు. అనంతరం అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో గురుస్వాములు దుబ్బ విశ్వనాథం, బల్కి రమేష్ పంతులు, సిరిగిరి రమేష్, గడ్డం భగవాన్, ప్రయాకర్‌రావు మధుసూదన్, మచ్చ శ్రీనివాస్, గుర్రం దేవదాస్, గోక శ్రీనివాస్, గడ్డం నాగరాజు, పులి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తె మట్టెల అందజేత


ముస్తాబాద్, డిసెంబర్ 31 : ముస్తాబాద్ మండలం సేవాలాల్ తండ గ్రామంలో ధరాం సోత్ రాజవ్వ కూతురు నిర్మల వివాహానికి ఎంపీపీ జనగామ శరత్‌రావు ఆదివారం పుస్తె మట్టెలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్‌నాయక్, నాయకులు నాగుల శ్రీనివాస్‌గౌడ్, కట్ట బాపురావు, రెడ్డినాయక్, నర్సింలు, పంతులు, నందు, రాజ్‌కుమార్ తదితరులు ఉన్నారు.


బైక్ అదుపుతప్పి యువకులకు గాయాలు

బోయినపల్లి, డిసెంబరు 31: బోయినపల్లి మండలం అనంతపల్లి తడగొండ శివారులో ఆదివారం బైక్ అదుపు తప్పి ఇద్దరు యువకులకు గాయాలయ్యాయి. బూరుగుపల్లి గ్రామానికి చెందిన కల్లేపల్లి అభి బోయినపల్లి గ్రామానికి చెందిన గణేష్ ద్విచక్రవాహనంపై అనంతపల్లి నుంచి తడగొండ వైపు వెళ్తున్నారు. వీరు ప్రయాణిస్తున్న వాహనం అదుపు తప్పడంతో యువకులు ఇద్దరు కిందపడ్డారు. గాయాలు కావడంతో స్థానికులు 108లో చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.

































నూతన సంవత్సర శుభాకాంక్షలతో
HISTORICAL BLOCKBUSTER నేడే చూడండి



సుదర్శన్ 35 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
అర్జున్ 70 - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
తారకరామ 70 - కాచిగూడ 11.15,2.15,6.00,9.00
పద్మావతి కాంప్లెక్స్ ఎ/సి - కాచిగూడ 2.45,6.15
లక్ష్మీకళ - మూసాపేట్ 7.30,11.20,2.50,6.20,9.40

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.45,1.40,4.35,7.10,7.35,10.35	ఎస్2 సోమ - మల్లాపూర్ 10.20,1.30,4.40,7.50,11.00
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.05,1.05,4.00,7.30,10.45	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.30,1.30,4.30,5.40,7.40,10.40
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.00,8.00,10.45,1.30,4.15,7.00,10.00	ఎం.పి మాల్ - కాచిగూడ 10.30,4.40,10.50
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.00,1.25,4.25,7.20,10.50	జిఎస్ఎమ్ - మదీనగూడ 10.30,1.40,4.40,7.40,10.00,10.50
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40,1.35,7.40,10.30	నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.40,1.40,4.00,4.40,7.40,10.40
ఏషియన్ రాధిక - కాప్రా 10.15,1.25,4.30,7.45,10.50	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.30,1.40,4.40,7.40,10.50
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.15,1.10,4.35,7.45,10.40	మంజీరామాల్ - కూకట్‌పల్లి 9.30,12.45,4.00,7.15,10.30
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.05,1.05,4.15,7.25,10.45	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 9.45,12.45,4.00,7.15,10.30
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.00,9.15	మంత్రామాల్ - అత్తాపూర్ 10.10,1.15,4.30,7.45,11.00
షా షహెన్‌షా - చింతల్ 11.00,6.15,10.00	సుధా - శాలిబండ 9.45,12.45,4.10,7.25,10.40
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.10,1.35,4.10,7.50,10.30	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 9.45,1.00,4.15,7.30,10.45
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.10,1.20,4.30,7.40,10.50	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.20,1.30,4.40,7.50,11.00
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.30,12.50,1.40,4.00,4.50,8.00,11.10	మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 10.20,1.30,4.40,7.50,11.00
ఆర్.కె. - బంజారాహిల్స్ 10.00,1.40,4.50,8.00,11.10	మిరాజ్ సినిమాస్ - చందానగర్ 10.20,1.30,4.40,7.50,11.00
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.10,1.20,4.30,7.40,10.50	లక్ష్మీనరసింహ - మియాపూర్ 10.10,1.20,4.30,7.40,10.50
గలేరియా - పంజాగుట్ట 10.05,1.15,4.20,5.20,7.10,10.20	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.10,1.20,4.30,7.40,10.50
ఐకాన్ - హైటెక్‌సిటీ 10.20,1.30,4.40,7.50,11.00	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.00,1.10,4.20,7.10
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.10,1.20,4.30,7.40,10.50	మూవీటైమ్ - అమీర్‌పేట 10.15,1.30,4.30,8.00,10.45
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.10,1.20,4.30,7.40,10.50	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 9.00,11.45,2.30,5.15,8.00,10.45
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి 10.20,1.30,4.00,7.55,11.05	టివోలి - సికింద్రాబాద్ 10.15,1.40,7.40,10.40
ఆట్రియమ్ - గచ్చిబౌలి 10.00,1.10,4.20,7.30,10.40	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 10.15,1.45,4.25,7.55,10.50
	మూవీమ్యాక్స్ - మౌలాలి 10.00,4.30,7.30,11.30

శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 7.45,11.152.30,6.15,9.30	శ్రీలక్ష్మి క.మం. ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30	మహాలక్ష్మి 70 - కొత్తపేట 11.15,2.30,6.15,9.45
తారకరామ 70ఎంఎం - ఇసిఐఎల్ 11.15,2.15,6.15,9.15	వైజయంతి 70 ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00	విమల్ 70 - బాలానగర్ 11.15,2.15
అంజలి 70ఎంఎం - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00	అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00	శ్రీ రమణ 35 - అంబర్‌పేట 11.15,2.15,6.15,9.15
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం 11.00,2.15,6.00,9.15	BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00	లక్ష్మి 70 ఎంఎం - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00
రంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00	వెంకటేశ్వర 70 - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం 11.00,2.00,6.00,9.00	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15	శివరంజని - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
	స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.15,6.15,9.15	శ్రీసాయిరాం - పోచంపల్లి 11.00,2.00,6.00,9.00

వరంగల్	కరీంనగర్	మహబూబ్‌నగర్	
జెమిని 70 - వరంగల్	శివ - కరీంనగర్	తిరుమల - మహబూబ్‌నగర్	తారా 70 - మోత్కూర్
ఎస్2 ఎ/సి - వరంగల్	శ్రీనివాస - కరీంనగర్	సాయిబాబా - షాద్‌నగర్	అంజిరెడ్డి - చౌటుప్పల్
అమృత 70 - హన్మకొండ	ప్రతిమ 70 - కరీంనగర్	శ్రీరాము 70 - వనపర్తి	ఆదిలాబాద్
శ్రీదేవి - హన్మకొండ	ఊర్వశి - గోదావరిఖని	మల్టిప్లెక్స్ 70 - గద్వాల్	నటరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్
	శ్రీరాము - జగిత్యాల	మహేశ్వరి 70 - నారాయణపేట	గోల్డ్ 70 - మంచిర్యాల
శాంభవి 70 - కాజీపేట	నటరాజ్ 70 - సిరిసిల్ల	సత్యలక్ష్మి 70 - అచ్చంపేట	శ్రీనివాస 70 - మంచిర్యాల

GLOBAL CINEMAS LLP RELEASE

ఘనంగా మల్లన్న బోనాలు

మెట్‌పల్లి రూరల్, డిసెంబరు 31: మండలంలోని మెట్లచిట్టాపూర్ గ్రామంలో మల్లన్న స్వామి బోనాల జాతర ఘనంగా నిర్వహించారు. ఆదివారం గ్రామంలోని యాదవులు, గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో బోనాల జాతర అంగరంగ వైభవం నిర్వహించారు. సర్పంచ్ బద్దం శేఖర్‌రెడ్డి హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు బోనం తలపై ఎత్తుకొని ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. అనంతరం మహిళలు బోనంతో ఆలయం చుట్టూ ప్రదిక్షణలు చేశారు.

మల్యాల: మండలంలోని మల్లెగుట్టపై ఉన్న మల్లన్న ఆలయంలో షష్ఠ ఉత్స వాల్లో భాగంగా ఆదివారం పట్నాలు వేశారు. మల్యాల, పెగడపల్లి, జగిత్యాల తదితర మండలాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు మల్లెగుట్టపైకి చేరుకొని మొక్కులు తీర్చుకున్నారు.

పొలం వద్దనే రైతు ఆకస్మిక మృతి

రుద్రంగి, డిసెంబరు 31: రుద్రంగి మండల కేంద్రానికి చెందిన నంద్యాడపు బుచ్చిమల్లయ్య (68)అనే రైతు గుండెపోటుతో పొలం వద్దే ఆదివారం మధ్యాహ్నం కుటుంబ సభ్యుల కళ్లెదుటే ఆకస్మికంగా మృతి చెందాడు. వరి నాట్లు వేసే పనులు చేస్తుండగా గుండెపోటు రావటంతో అక్కడిక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యులు సీపీఆర్ చేసినా ఫలితం లేకుండా పోయింది. మృతునికి భార్య నర్సవ్వ, కొడుకు తిరుపతి, ఇద్దరు కూతుళ్ల ఉన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలతో
SUPER HIT నేడే చూడండి



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00
పద్మావతి కాంప్లెక్స్ ఎ/సి - కాచిగూడ | స్వప్న 70 - కాటేదాన్ 2.15PM
ఇంద్రనాగేంద్ర 70ఎంఎం - కర్మన్‌ఘాట్ 11.15AM | తారకరామ - ఇసిఐఎల్ 11.15,2.15,6.15,9.15

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.05,7.20	గలేరియా - పంజాగుట్ట 10.00,1.10,7.30,10.40	సుధా - శాలిబండ 4.45,10.50
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.05,4.05	ఐకాన్ - హైటెక్‌సిటీ 11.00,1.20,6.50	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 1.05,10.35
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.15,11.15,10.45	పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.10,1.20,7.55,11.00	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.50,7.10,10.00
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.20,4.20,7.30	పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 11.00,4.55,10.50	మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 1.50,7.10,10.00
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.05,1.20,7.45,10.35	ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి 4.45,7.10,11.00	మిరాజ్ సినిమాస్ - చందానగర్ 1.30,7.50
ఏషియన్ రాధిక - కాప్రా 1.10PM	ఆట్రియమ్ - గచ్చిబౌలి 11.00,1.10,7.20	లక్ష్మీనరసింహ - మియాపూర్ 1.50,7.10,10.00
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.30PM	ఎస్2 సోమ - మల్లాపూర్ 12.25,7.10,10.00	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 1.30,7.50
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.10.10.30	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 11.00,1.15,7.40	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 9.45,12.45,10.50
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్	ఎం.పి మాల్ - కాచిగూడ 12.10,7.20	మూవీటైమ్ - అమీర్‌పేట 1.30,7.30
షా షహెన్‌షా - చింతల్ 2.45PM	జిఎస్ఎమ్ - మదీనగూడ 10.40,1.45,7.30,10.40	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 10.45,8.00,10.55
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.30,7.45	నెక్లెస్ సత్య - కవాడిగూడ 12.40,7.40,10.50	టివోలి - సికింద్రాబాద్ 10.50,4.40
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.30,1.00,7.40	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.30,1.15,7.40	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.15,2.45,6.20,10.00
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,1.30,7.45,10.55	మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.00,10.40	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,4.45
ఆర్.కె. - బంజారాహిల్స్ 10.30,7.45	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 1.20,10.05	మూవీమ్యాక్స్ - మౌలాలి 9.30,4.00,11.15
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.30,4.55,10.50	మంత్రామాల్ - అత్తాపూర్ 10.15,7.55	

జెమిని 70 - వరంగల్	నటరాజ్ - నిజామాబాద్	నటరాజ్ 70 - సంగారెడ్డి	విక్టరీ సినీప్లెక్స్ - మిర్యాలగూడ
ఎస్2 - వరంగల్	గీతా - నిజామాబాద్	సినీమ్యాక్స్ - జహీరాబాద్	సాయిదత్త 35 - మెదక్
శ్రీదేవి - హన్మకొండ	జె.ఆర్ మాల్ - ఆర్మూర్	PVN 70ఎంఎం - నల్గొండ	శ్రీనివాస 70 ఎ/సి - సత్తుపల్లి
శ్రీనివాస - కరీంనగర్	శ్రీనివాస - మహబూబ్‌నగర్	అలంకార్ - సూర్యాపేట్	శాంతమహల్ - ఆందూరు
ప్రతిమ - కరీంనగర్	శ్రీనివాస - వనపర్తి	తిరుమల ఎ/సి - సూర్యాపేట	తార్ సినిమాస్ - పాల్వంచ
గోల్డ్ - కరీంనగర్	మల్టీప్లెక్స్ - గద్వాల్	విష్ణురాం ఎ/సి - కోదాడ	మీరజ్ - రాయచూర్
తిరందాస్ - కరీంనగర్	వెంకటరమణ 70 - జడ్చర్ల	GHR 70ఎంఎం - కోదాడ	మహేశ్వరి - ఆదిలాబాద్
వేణు - నిజామాబాద్	సీతారామ - ఇల్లందు	వెంకటేశ్వర ఎ/సి - కోదాడ	విశ్వరూప - కొత్తగూడెం

GLOBAL CINEMAS LLP RELEASE

నూతన సంవత్సర శుభాకాంక్షలతో
ROMANTIC YOUTHFUL LOVE STORY నేడే చూడండి



పివిఆర్ - ఎర్రమంజిల్ 12.50PM	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.15PM
పివిఆర్ - కూకట్‌పల్లి 10.00PM	జిఎస్ఎమ్ - మదీనగూడ 5.05PM
లక్ష్మీకళ - మూసాపేట్ 2.15PM	నెక్లెస్ సత్య - కవాడిగూడ 3.55PM
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.15AM	మూవీమ్యాక్స్ - మౌలాలి 12.30PM
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.00PM	జె.పి. సినిమాస్ - చందానగర్ 9.50AM

ఎస్2 70 ఎ/సి - వరంగల్	గీతా ఎ/సి - నిజామాబాద్	రామకృష్ణ ఎ/సి - నాగర్‌కర్నూల్
తిరందాస్ 70ఎంఎం - కరీంనగర్	రంగ 70ఎంఎం ఎ/సి - వనపర్తి	వెంకటేశ్వర 70ఎంఎం - కోదాడ
సినిమాస్ ఎ/సి - ఆర్మూర్	భువనేశ్వరి 70ఎంఎం - విజా	విక్ట్రోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ
వేణుమాల్ - నిజామాబాద్	భవాని 70ఎంఎం - కొత్తకోట	పరమేశ్వరి ఎ/సి - కొత్తగూడెం

NTR CINEMAS 9030161717

నూతన సంవత్సర శుభాకాంక్షలతో
జనవరి 5న బ్రహ్మాండమైన విడుదల



మరియు మీ అభిమాన థియేటర్లలో
KY FILMS THRO PRK FILMS 9154578901


నూతన సంవత్సర శుభాకాంక్షలతో
జనవరి 5న బ్రహ్మాండమైన విడుదల



LIGHT HOUSE CINE MAGIC 9989776611

నూతన సంవత్సర శుభాకాంక్షలతో
నేడే చూడండి

RE-RELEASING IN THEATRES
లక్ష్మీ ప్రొడక్షన్స్



ఎ.పూర్ణచంద్రరావు దేవిశ్రీ ప్రసాద్ శ్రీను వైట్ల
Re-Release By SRI MATHA CREATIONS - 7013423349
SPECIAL MORNING SHOWS
సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 7.45AM
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
సంధ్య 35 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 7.30am
సుదర్శన్ 35 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 8.00am
దేవి 70 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 8.00,11.00,2.30

విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 7.00am	భ్రమరాంబ - కూకట్‌పల్లి 7.30am
మల్లికార్జున 70 - కూకట్‌పల్లి 7.15am	విజేత 70 ఎ/సి - బోరబండ 7.45am
లక్ష్మీకళ - మూసాపేట్ 7.05am	భుజంగ 70 - జీడిమెట్ల 7.30am
BRహైటెక్ 70 - మాదాపూర్	సుష్మ 70 - వనస్థలిపురం 7.30am

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఎం.పి మాల్ - కాచిగూడ	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.10am
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	జిఎస్ఎమ్ - మదీనగూడ 10.20am	సినిమాస్ - బాలానగర్ 9.30am
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.00am	నెక్లెస్ సత్య - కవాడిగూడ 3.55,10.50	సినిమాస్ - చందానగర్ 10.15am
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 9.10,9.20,9.35,3.50	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	లక్ష్మీనరసింహ - మియాపూర్ 10.00am
ఆర్.కె. - బంజారాహిల్స్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.00am	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.15am	మంత్రామాల్ - అత్తాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.30,10.30
గలేరియా - పంజాగుట్ట	సుధా - శాలిబండ	మూవీటైమ్ - అమీర్‌పేట
ఐకాన్ - హైటెక్‌సిటీ	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 9.00am	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	టివోలి - సికింద్రాబాద్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.20am	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 9.55,7.25	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ఆట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ రాధిక - కాప్రా	షా షహెన్‌షా - చింతల్
ఎస్2 సోమ - మల్లాపూర్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	లక్ష్మీకళ - మూసాపేట్ 7.40am
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.20am	మూవీమ్యాక్స్ మౌలాలి 9.15,12.45
		జె.పి.సినిమాస్ - చందానగర్

జెమిని 70 - వరంగల్	వెంకటేశ్వర - మహబూబ్‌నగర్	కృష్ణ క.మం. - జనగాం
మమత 70 - కరీంనగర్	PVN 70ఎంఎం - నల్గొండ	నేషనల్ 70 - కల్వకుర్తి
వెంకటేశ్వర - మిర్యాలగూడ	సూర్య క.మం. - మహబూబాబాద్	వెంకటేశ్వర - తొర్రూర్


SRIMATHA CREATIONS RELEASE 7013423349

నూతన సంవత్సర శుభాకాంక్షలతో
జనవరి 5న బ్రహ్మాండమైన విడుదల



CONTACT : 9030161717

నూతన సంవత్సర శుభాకాంక్షలతో
నేడే బ్రహ్మాండమైన విడుదల



నూతన సంవత్సర శుభాకాంక్షలతో
జనవరి 5న బ్రహ్మాండమైన విడుదల



మీ అభిమాన థియేటర్లలో
SKML MOTION PICTURES (GANESH) BHARI 9296509333

నూతన సంవత్సర శుభాకాంక్షలతో
SUPER HIT నేడే చూడండి



సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.35PM	జిఎస్ఎమ్ - మదీనగూడ 4.40PM
పివిఆర్ - ఎర్రమంజిల్ 12.50PM	నెక్లెస్ సత్య - కవాడిగూడ 1.05PM
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.15AM	జె.పి. సినిమాస్ - చందానగర్ 10.15AM
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 11.00AM	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్

ఎస్2 70 ఎ/సి - వరంగల్	సినిమాస్ 70 - ఆర్మూర్	భవాని 70ఎంఎం - కొత్తకోట
తిరందాస్ 70ఎంఎం - కరీంనగర్	రంగ 70ఎంఎం ఎ/సి - వనపర్తి	రామకృష్ణ ఎ/సి - నాగర్‌కర్నూల్
వేణుమాల్ - నిజామాబాద్	పరమేశ్వరి 70 - కొత్తగూడెం	వెంకటేశ్వర 70ఎంఎం - కోదాడ
గీతా ఎ/సి - నిజామాబాద్	భువనేశ్వరి 70ఎంఎం - విజా	విక్ట్రోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ

NTR CINEMAS 9030161717

రాజన్నసేవలో హైకోర్టు న్యాయమూర్తి


ప్రసాదం అందజేస్తున్న ఆలయ ఏఈవో శ్రీనివాస్

వేములవాడ, డిసెంబరు 31: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సి వి భాస్కరరెడ్డి దర్శించుకున్నారు. ఆదివారం ఆయన కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. శ్రీ స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడెమొక్కు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వచనం గావించగా, సహాయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాస్ శ్రీ స్వామివారి ప్రసాదం అందజేశారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రేమలత, జూనియర్ సివిల్ జడ్జ్ ప్రవీణ్, ఆర్డీవో మధుసూదన్, జిల్లా అదనపు ఎస్పీ చంద్రయ్య, స్థానిక డీఎస్పీ నాగేం ద్రచారి, పట్టణ సీఐ కరుణాకర్, ఆలయ ప్రొటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, ఆలయ సూపరింటెండెంట్ శంకర్ పాల్గొన్నారు.

యాసంగి పంటకు సాగునీరు

- కాకతీయ కాలువ నుంచి విడుదల చేసిన మంత్రి పొన్నం


మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్


తిమ్మాపూర్, డిసెంబరు 31: యాసంగి పంట సాగుకు ఆదివారం సాయంత్రం కరీంనగర్ పరిధిలోని దిగువ మానేరు జలాశయం నుంచి కాకతీయ కాలువ ద్వారా నీటిని విడుదల చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దిగువ మానేరు కింద 8.99లక్షల ఎకరాలకు యాసంగి పంటకు నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎల్ఎండీలో ప్రస్తుతం సుమారు 19 టీఎంసిల నీరు నిల్వ ఉందన్నారు. మిడ్ మానేరులో 23 టీఎంసీల నీరు నిల్వ ఉందన్నారు. వేసవిలో తాగునీటికి ఇబ్బందులు కలుగకుండా రైతులకు యాసంగి పంటలకు విడుదల చేయనున్నట్లు తెలిపారు. భవిష్యతులో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను తీసుకురానుందని అన్నారు. రైతులకు గిట్టుబటు ధర, ఎరువులు, విత్తనాల సరఫరా లాంటి అనేక సంక్షేమ పథకాలను రైతులకు తీసుకురానుందన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు, క్యాబినేట్‌లో తీసుకున్న నిర్ణయం మేరకే నీటిని విడుదల చేశామని తెలిపారు. రైతలుకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను కూడా ఆదేశించామని తెలిపారు. జిల్లాలోని 16మండలాల్లో ఇప్పటికే 4లక్షలకు పైగా ఆరు గ్యారంటీలకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలనర్నారు. తరువాత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. ఇప్పటికే మహిళలకు సంబంధించి ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణానికి స్పందన ఉందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాడిన 48 గంటల నుంచే ఈ పథకాన్ని ప్రవేశపెట్టాడం జరిగిందని కొనియడారు. డిసెంబరు 9 నుంచి 28వ తేది వరకు 6కోట్ల మంది మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణం చేశారని వివరించారు. ఇంకా ప్రజలకు ప్రయాణాల్లో ఇబ్బంది కలగకుండా ఇప్పటికే నూతనంగా బస్సులను తీసుకురావడం జరిగిందని అన్నారు. విడతల వారిగా 1080నూతన బస్సులు రానున్నట్లు తెలిపారు. అవి కాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాలుష్య నివరణ కొసం మరో వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులను మరో రెండు మూడు నెలల్లో తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. తెలిపారు. అందులో 500 జంటనగరాలకు మరో 500 జిల్లాలకు వచ్చేవిధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దీంతో పాటు రాష్ట్రంలో ఉన్న 364 బస్ స్టేషన్‌లు, 97 బస్ డిపోలు, 11రీజియన్‌లను ఏప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు.. అంతకు ముందు ఎల్ఎండీ గెస్ట్ హౌస్ వద్ద మంత్రి పొన్నం ప్రభాకర్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కలెక్టర్ పమేలా సత్పతి, ఈఎన్‌సీ శంకర్, ఎస్ఈ శివకుమార్, ఈఈ నాగా భూషణం, ఆర్డీవో మహేశ్వర్, తహసీల్దార్ కనకయ్య, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 12.45PM | మంజీరామాల్ - కూకట్‌పల్లి 4.05PM
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.15PM | జి.పి.సినిమాస్ - చందానగర్ 1.20PM
HINDI VERSION



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.30,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00 | మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
ఇంద్రనాగేంద్ర 70- కర్మన్‌ఘాట్ 6.30PM | లక్ష్మీకళ - మూసాపేట్ 11.30,2.30,9.30



BOOK YOUR TICKETS NOW
PRODUCED BY RAJKUMAR HIRANI AND GAURI KHAN
RHF

MUKTA A2 CINEMAS | RAMAKRISHNA GLITTERATI
AMB CINEMAS GACHHIBOWLI | PRASADS MULTIPLEX NTR GARDENS
PVR INOX | CYBERABAD INORBIT MALL - MADHAPUR | SUJANA FORUM PRISTAGE MALL - KPHB | ICON HI-TECH - MADHAPUR | NEXT GALLERIA MALL - PANJAGUTTA | IRRAM MANZIL | MUSARAMBAGH | CENTRAL MALL - PANJAGUTTA | RK MALL - BANJARA HILLS | ATRIUM MALL - GACHIBOWLI | PRESTON PRIME - GACHIBOWLI | S2 CINEMAS - MALLAPUR | GVK ONE - BANJARA HILLS | MP MALL - KACHIGUDA | GSM MALL - MIYAPUR | SATTVA NECKLACE MALL - KAVADIGUDA | ASHOKA - KUKATPALLI
Cinepolis | LULU MALL - KUKATPALLY | MANTRA MALL - ATTAPUR | CCPL - MALKAJGIRI | SUDHA - SHALIBANDA | DSL VIRTUE MALL - UPPAL
SHALINI SIVANI - DSKN | BALANAGAR | CHNADRA NAGAR | MIYAPUR | AAA CINEMAS AMEERPET
ASIAN | CINE PLANET - KOMPALLY | CINE SQUARE - UPPAL | CINEPRIDE SHASHIKALA - MOOSAPET | M CUBE MALL - ATTAPUR | RADHIKA - KAPRA | MUKTA A2 CINEMAS MJR CINEMAS - NARAPALLI
MOVIE TIME | GACHHIBOWLI | AMEERPET | TIVOLI SECUNDERABAD | J PRASAD MADINAGUDA
MOVIE MAX AMR MALL - MOULALI | INDIRA VENKATARAMANA COMPLEX - KACHIGUDA

వేములవాడలో భక్తుల రద్దీ


క్యూలైన్లో బారులు తీరిన భక్తులు

వేములవాడ, డిసెంబరు 31: దక్షిణ కాశీ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. మేడారం సమ్మక్క సారక్క జాతర సమీపిస్తున్న క్రమంలో ఆదివారం నాడు వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు వేములవాడకు తరలివచ్చారు. ఈ సందర్భంగా వారు తమ ఇష్ట దైవమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకొని తరించారు. తొలుత ఆలయ కళ్యాణ కట్టలో తలనీలాలు సమర్పించి, ధర్మగుండంలో పవిత్ర స్నానాలు ఆచరించారు. అనంతరం సర్వదర్శనం, ప్రత్యేక దర్శనం క్యూలైన్ల మీదుగా ఆలయంలోకి ప్రవేశించి శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల రద్దీ కారణంగా లఘు దర్శనం అమలు చేయడంతో భక్తులు నందీశ్వరుడి వద్ద నుండి శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. కళాభవన్ లో శ్రీ స్వామివారి నిత్య కళ్యాణం, సత్యనారాయణ వ్రతం, బాలాత్రిపుర సుందరి దేవి ఆలయంలో కుంకుమ పూజ తదితర ఆర్జిత సేవలలో పాల్గొన్నారు. శ్రీ స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడెమొక్కును పెద్ద సంఖ్యలో భక్తులు చెల్లించుకున్నారు. అనుబంధాలయమైన బద్దిపోచమ్మ దేవాలయం సైతం భక్తులతో క్రిక్కిరిసిపోయింది. వేలాది మంది భక్తులు బద్దిపోచమ్మవారిని దర్శించుకుని బోనం మొక్కు చెల్లించుకున్నారు. భక్తుల సంఖ్య భారీగా ఉండడంతో క్యూలైన్లు కిక్కిరిసి పోయాయి. ఈ సందర్భంగా భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు.

గ్రామ పంచాయతీ ట్రాక్టర్ టైర్లు చోరీ


టైర్లు చోరీ చేసిన వాటర్ ట్యాంకర్

జమ్మికుంట రూరల్, డిసెంబరు 31: మండలం శాయంపేటలో గ్రామ పంచాయతీ కార్యాలయం ట్రాక్టర్ టైర్లను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసిన విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. గ్రామంలో ఓ మహిళ మృత్యువాత పడింది. తొమ్మిదో రోజు స్నానాలు చేసేందుకు మంచినీళ్ల ట్యాంక్ కావాలని గ్రామ పంచాయతీ సిబ్బందికి ఫోన్ చేశారు. దీంతో సిబ్బంది వాటర్ ట్యాంకర్ పంపించారు. స్నానాలు పూర్తి అయిన అనంతరం వారు అక్కడి నుంచి వెళ్లిపోయారు. రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ట్యాంకర్ టైర్లు ఎత్తుకెళ్లారు. పోలీస్‌లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్టీసీ బస్సు, వ్యాన్ ఢీ

- ఒకరి మృతి
- వెన్నంపల్లిలో విషాదం
- మరో నలుగురికి గాయాలు


ప్రేమ్‌కుమార్(ఫైల్)

రేగొండ, డిసెంబరు 31: ఆర్టీసీ బస్సును ఫ్లిప్‌కార్ట్ వ్యాను ఢీకొంది. దీంతో వ్యాన్ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు.బస్సు డ్రైవర్, కండక్టర్‌తోపాటు ఇద్దరు ప్రయాణికులు గాయపడ్డారు. ఈ సంఘటన భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం కొత్తపల్లి గ్రామ శివారు పరకాల-భూపాలపల్లి ప్రధాన రహదారిలో ఆదివారం తెల్లవారుజామున 5 గంటల ప్రాంతంలో చోటుచేసుకుంది. ఎస్సై మాధవ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. భూపాలపల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు హనుమకొండకు బయల్దేరింది. ఈ క్రమంలో కరీంనగర్ నుంచి భూపాలపల్లికి వెళ్తున్న ఫ్లిప్‌కార్ట్ కార్గో వ్యాన్ అదుపు తప్పి ఎదురుగా వస్తున్న బస్సును ఢీకొంది. దీంతో వ్యాన్ డ్రైవర్ ఈర్ల ప్రేమ్‌కుమార్ (28) కేబిన్‌లోనే ఇరుక్కుపోయాడు. కొద్ది సేపు వరకు మృత్యువుతో పోరాడి చివరి శ్వాస విడిచాడు. ఈ ప్రమాదంలో ఆర్టీసీ డ్రైవర్ బీరబోయిన రమేష్, కండక్టర్ కృష్ణతోపాటు ప్రయాణికులు శ్రీలత, కుమార్‌కు గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రులను అంబులెన్స్ ద్వారా పరకాలలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రేమ్ కుమార్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అదే ఆస్పత్రికి పంపారు. మృతుడు ప్రేమ్‌కుమార్ పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలంలోని వెన్నంపల్లి గ్రామస్థుడు. అతడు అవివాహితుడు కాగా తండ్రి బక్కయ్య, సోదరుడు రాజేష్‌తో కలిసి జీవిస్తున్నాడు. మృతుడి సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

కాల్వశ్రీరాంపూర్: భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలో ఆర్‌టీసీ బస్సు, డీసీఎం వ్యాన్ ఢీకొన్న ప్రమాదంలో కాల్వశ్రీరాంపూర్ మండలం వెన్నంపల్లి గ్రామానికి చెందిన ఈర్ల ప్రేమ్‌కుమార్(26) అనే యువకుడు మృతిచెందిన సంఘటనతో గ్రామంలో విషాదం అలుముకుంది. ప్రేమ్ కుమార్ నాలుగేళ్లుగా కరీంనగర్‌లో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. విధుల్లో భాగంగా రేగొండ మండలంలో జరిగిన ప్రమాదంలో మృతిచెందడంతో తల్లిదండ్రులు బక్కయ్య, భాగ్యల రోదనలు మిన్నంటాయి.

ధర్మపురిలో మల్లన్న భక్తుల సందడి


ధర్మపురిలో స్నానాలు ఆచరిస్తున్న మల్లన్న భక్తులు

ధర్మపురి, డిసెంబరు 31: ధర్మపురి క్షేత్రంలో ఆదివారం మల్లన్న భక్తుల సందడి నెలకొంది. పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తులు గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించారు. షష్ఠి వారోత్సవాల సందర్భంగా క్షేత్రానికి అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. భక్తులు నెత్తి మీద మల్లికార్జున విగ్రహాల పెట్టెను పెట్టుకుని త్రిశూలం చేత పట్టుకుని నది వద్దకు చేరుకున్నారు. అనంతరం గోదావరి నదిలో స్నానాలు చేశారు. అలాగే నదీ జలాలతో మల్లికార్జున విగ్రహాలను శుభ్రం చేశారు. నది వద్ద గల స్నానఘట్టాలు, ఇసుక మేటల పైన ప్రత్యేకంగా సైకత లింగాలు చేసి భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. ఇక్కడి నుంచి తమ గ్రామాల్లో మల్లన్న పట్నాలు వేసుకునేందుకు త్రిశూలం, ఒగ్గు డోలు చేత పట్టుకుని మెడలో పూల దండ వేసుకుని తిరుగు ప్రయాణమయ్యారు. పట్నాలు వేసిన మరునాడు వేములవాడ, కొమరవెల్లి, ఓదేల, ఐనవోలు ఆలయాల్లో స్వామి వారలను దర్శనం చేసుకునేందుకు వెళ్లడం ఆనవాయితీగా వస్తోంది. ఎస్సై దత్తాత్రి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది భక్తులకు ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకున్నారు.

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, ARSHIYA D/O. MOHAMMAD RAJ MOHAMMAD. HAVE CHANGED MY NAME AS " ASIYA SULTHANA " W/O. MOHAMMAD ABID ALI R/O. H.NO. 10-4-715, SUBHASH NAGAR , KARIMNAGAR.
AJK-14765

3+2 స్కీం కలదు

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధంలేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా / ఇతరత్రా నమ్మించబడిన / క్లెయిమ్స్‌కు, బట్టి వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించబడు.
పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి
కరీంనగర్ :- సెల్ : 99854 10640
జగిత్యాల :- సెల్: 99854 11262
మెట్‌పల్లి :- సెల్: 70131 42966
వేములవాడ, సిరిసిల్ల :- సెల్: 99854 11063
పెద్దపల్లి :- 95509 00238

కెనరా బ్యాంక్ केनरा बैंक Canara Bank Together We Can

కెనరా బ్యాంక్ ముత్యాల ముగ్గుల పోటీ

ఆంధ్రజ్యోతి ABN

అందమైన ముగ్గులు వేయండి.. ఆనందంగా బహుమతులు అందుకోండి..
రాష్ట్ర స్థాయిలో విజేతలకు రూ.1,50,000/-లకు పైగా బహుమతులు.

మొదటి బహుమతి రూ.6000/-
రెండో బహుమతి రూ.4000/-
మూడో బహుమతి రూ.3000/-

నిబంధనలు: మహిళలు మాత్రమే పాల్గొనాలి. చుక్కల ముగ్గులు మాత్రమే వేయాలి. ముగ్గు, రంగులు ఎవరికి వారే తెచ్చుకోవాలి. ముగ్గు వేయడానికి గరిష్ఠ సమయం 2 గంటలు


కరీంనగర్: ముత్యాల ముగ్గు పోటీల వివరాలు త్వరలో...

కరీంనగర్	పెద్దపల్లి	జగిత్యాల	రాజన్న సిరిసిల్ల
స్పాన్సర్: HARI HARA JEWELLERS హరిహర జువెల్లర్స్	స్పాన్సర్: మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాల పెద్దపల్లి	స్పాన్సర్: సూర్య గ్లోబల్ స్కూల్ మనస స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్, జగిత్యాల	స్పాన్సర్: హోమ్ టౌన్ రెస్టారెంట్ వేములవాడ
స్థలం: వాణీనికేతన్ హై స్కూల్, ముకరంపుర, కరీంనగర్	స్థలం: వ్యవసాయ మార్కెట్ యార్డ్	స్థలం: జ్యోతి హై స్కూల్, రాంబజార్, పురానిపేట, జగిత్యాల.	స్థలం: రాజశ్రీ ఫంక్షన్ హాల్ మల్లారం రోడ్, వేములవాడ, రాజన్న సిరిసిల్ల జిల్లా
వివరాలకు: సెల్: 9985411174	వివరాలకు: సెల్: 9985411296	వివరాలకు: సెల్: 9393551919, 9985411297	వివరాలకు: సెల్: 7013840728
తేదీ: 07-01-2024, ఆదివారం రోజున సమయం: ఉదయం: 10 గం॥ల నుండి	తేదీ: 06-01-2024, శనివారం రోజున సమయం: ఉదయం: 10 గం॥ల నుండి	తేదీ: 07-01-2024, ఆదివారం రోజున సమయం: ఉదయం: 10 గం॥ల నుండి	తేదీ: 07-01-2024, ఆదివారం రోజున సమయం: ఉదయం: 10 గం॥ల నుండి



Powered By
AIMS INSTITUTES Peenya, Bangalore

PROGRAMMES OFFERED
MBA | MBA In France | PGDM | BBA | BBA (Aviation)
BCOM | MCOM | MFA (Financial Analysis) | DIPLOMA Swiss Professional Diplomas in Hospitality (Culinary / Food & Beverage / Rooms service)
BCA | MCA | BHM
MSW | PUC (PCMB/PCMC/CEBA)
AIMS Institutes: 1st Cross, 1st Stage, Peenya, Bangalore
AIMS Admissions Centre +91 81500 01994
www.theaims.ac.in/apply
admission@theaims.ac.in

Real Partner

SWARGASEEMA SUKETANA
DTCP APPROVED
KONDURG @SHADNAGAR (HYDERABAD)
TS RERA P014000006315
DTCP & RERA APPROVED PLOTS
Ph: 9849012500
CALL US FOR FREE SITE VISIT

'నలిమెల'కు సాహితీవేత్తల అభినందనలు



అవార్డు అందుకుంటున్న నలిమెల భాస్కర్

సిరిసిల్ల, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): జిల్లాకు చెందిన బహాభాషా సాహితీవేత్త డాక్టర్ నలిమెల భాస్కర్ ఆదివారం పాలకుర్తిలోని సోమనాథ కళాపీఠం పురస్కారాన్ని అందుకోవడం పట్ల రాజన్న సిరిసిల్ల జిల్లా సాహితీ వేత్తలు అభినందనలు తెలిపారు.డాక్టర్ నలిమెల భాస్కర్ సోమనాథ సామాజిక శోధన పురస్కారం అందు కోవడం గర్వంగా ఉందని జిల్లా కవులు, రచయితలు కొనియాడారు. అవార్డు ప్రధానోత్సవంలో రంగినేని ట్రస్ట్ ఛైర్మన్ రంగినేని మోహన్‌రావు, కవులు మద్దికుంట లక్ష్మణ్, ఆడెపు లక్ష్మణ్ ఉన్నారు.

దళితబంధుపై సమీక్ష చేయాలి

● మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం

గంభీరావుపేట, డిసెంబర్ 31: దళితబంధు పథకంపై కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో సమీక్ష జరపాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం పేర్కొన్నారు. గంభీరావుపేటలో ఆదివారం చంద్రం విలేఖరులతో మాట్లాడుతూ దళితబంధు పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం సమీక్ష చేసి, పునరుద్ధరించాలన్నారు. గత ప్రభుత్వం నియోజకవర్గానికి మొదటి విడత 100, రెండవవిడత 1100 మందికి దళితబంధు ఇచ్చి, చేతులు దులుపుకుందన్నారు. దళిబంధు పథకం కింద కుటుంబానికి రూ. 10 లక్షలు కాకుండా 15 లక్షలు ఇవ్వాలన్నారు. దళితబంధు పథకానికి సంభందించి మాల మహానాడు పక్షా నత్వరలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి వివరించనున్నట్టు తెలిపారు.

దేశ భద్రతలో 38 ఏళ్లు

● పదవీ విరమణ చేసిన సైనికుడు

● ఘనస్వాగతం పలికేందుకు గ్రామస్థుల ఏర్పాట్లు



సైనికుడు మల్లారెడ్డి

గంభీరావుపేట, డిసెంబర్ 31: భారతదేశ సరిహద్దులో 38 ఏళ్ల సైనికుడిగా సేవలు అందించి ఆదివారం పదవీ విరమణ చేసిన గంభీరావుపేట మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన సైనికుడు ఒలాద్రి మల్లారెడ్డికి ఘనస్వాగతం పలికేందుకు గ్రామస్థులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. దేశ సరిహద్దు రాష్ట్రాలైన రాజస్థాన్, కశ్మీర్, గుజరాత్, పంజాబ్‌లో చలిలో 38 ఏళ్లుగా దేశరక్షణలో సేవలు అందించారు. కార్గిల్ యుద్ధంలోనూ ఆయన పాల్గొని మువ్వన్నెల జెండాను రెపరెపలాడించారు. పంజాబ్ సరిహద్దుల్లో ఎస్ఐగా బాధ్యతలు నిర్వహిస్తూ ఆదివారం పదవీ విరమణ చేసి సొంత గ్రామమైన ముచ్చర్లకు వస్తున్నందుకు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, సర్పంచ్, ఎంపీటీసీ, వార్డు సభ్యులు, గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న అధికారులు, స్థానికులు

ఎల్లారెడ్డిపేట, డిసెంబరు 31: ఎల్లారెడ్డిపేట మండలం పదిర గ్రామంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా ఆదివారం కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ప్రధాని నరేంద్రమోదీ సందేశాన్ని వివరించారు. అనంతరం గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించారు. నూతన క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ వజ్రమ్మ, ఆయా శాఖల అధికారులు, నాయకులు బుగ్గారెడ్డి, పర్శరాములు, సత్యంరెడ్డి, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక టిప్పర్, మూడు ట్రాక్టర్ల పట్టివేత

తంగళ్లపల్లి, డిసెంబర్ 31: తంగళ్లపల్లి మండలంలోని మానేరు నది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఒక టిప్పర్‌తో పాటు మూడు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. డంపు చేసిన ఇసుకను టిప్పర్‌తో తరలిస్తుండగా టెక్స్‌టైల్ పార్కు సమీపంలో ఆదివారం తెల్లవారుజామున పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అలాగే అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

పరామర్శ



రమేష్‌ను పరామర్శిస్తున్న లక్ష్మీనరసింహారావు

చందుర్తి, డిసెంబర్ 31: చందుర్తి మండల ఎంపీపీ బైరగోని లావణ్య భర్త రమేష్ గౌడ్‌కు ఇటీవల ప్రమాదంలో కాలుకు గాయం కాగా ఆదివారం వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించారు. నర్సింగాపూర్ గ్రామంలోని ఆయన ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట నాయకులు మ్యాకల ఎల్లయ్య, మరాటి మల్లిక్, జువ్వాడి అనిల్ రావు, అబ్రహం ఉన్నారు.

పద్మశాలి సేవా సంఘం కార్యవర్గం ఎన్నిక



నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు

ఎల్లారెడ్డిపేట, డిసెంబరు 31: ఎల్లారెడ్డిపేట గ్రామ పద్మశాలి సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని స్థానిక మార్కండేయస్వామి ఆలయంలో ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రాపెల్లి దేవాంతం, ప్రధాన కార్యదర్శిగా వనం రమేశ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా గోసికె దేవదాస్, శ్రీరాం సుదర్శన్, సంయుక్త కార్యదర్శిగా రాపెల్లి అంబదాస్, కోశాధికారిగా వనం బాలరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దుంపేటీ గౌరీశంకర్, సోషల్ మీడియా కన్వీనర్‌గా దోమల భాస్కర్, దైవశెట్టిగా మ్యాన భగవాన్‌లను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా గోసికె జనార్ధన్, మ్యాన రవీందర్, గోనె రవి, మద్రాల లక్ష్మణ్‌లు ఎన్నికయ్యారు. గౌరవ సలహదారులుగా వనం బొందయ్య, వనం ఎల్లయ్య, గాజుల దేవదాస్, గుల్లపల్లి మహేశ్‌లు వ్యవహరించనున్నారు. యువజన విభాగం అధ్యక్షుడిగా సుంకి భాస్కర్, ఉపాధ్యక్షులుగా దూస శ్రీనివాస్, ఆడెపు శ్రీపతి, కార్యదర్శిగా ఆడెపు అజయ్, సంయుక్త కార్యదర్శులుగా గోసికె శ్రీనివాస్, సుంకి విష్ణుమూర్తిలను ఎన్నుకున్నారు. సంఘం సభ్యుల సమస్యల పరిష్కారానికి పాటు పడుతామని నూతనంగా ఎన్నికైన సభ్యులు పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు పోతు ఆంజనేయులు, సభ్యులు గంగారం, నాగరాజు, లక్ష్మీనారాయణ, రమేశ్, వేణు, నరేశ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అధికారబలంతో ఏడు గ్రామాలు మున్సిపల్‌లో విలీనం



సిరిసిల్లలో మాట్లాడుతున్న కేకే మహేందర్‌రెడ్డి

సిరిసిల్ల టౌన్, డిసెంబరు 31: సిరిసిల్ల మున్సిపల్‌లో ఏడు గ్రామాలను విలీనం చేయకూడదని ఆ ఏడు గ్రామాల ప్రజలు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు వినతిపత్రాలు ఇచ్చి, ఆందోళనలు చేపట్టినా ప్రజలను పట్టించుకోకుండా మంద బలం ఉందికదా అని ఏడు గ్రామాలను బలవంతంగా మున్సిపల్‌లో విలీనం చేశారని కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గం ఇన్‌ఛార్జి కేకే మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సిరిసిల్ల పట్టణం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో కేకే మహేందర్‌రెడ్డి మాట్లాడారు. అధికారంలో ఉన్నామనుకుంటూ మతిభ్రమించి సిరిసిల్ల మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అనేక తీర్మానాలు చేస్తున్నారని అన్నారు. మొన్నటి వరకు మంత్రిగా ప్రాతినిధ్యం వహించి ప్రస్తుతం సిరిసిల్ల ప్రాంతం నుంచి ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి అధికారం కోల్పోయి మతిభ్రమించి మాట్లాడుతున్నాడని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెలరోజులు కూడా పూర్తికాలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తెల్లవారు నుంచే కేటీఆర్ శాపనార్థాలు పెట్టడం మొదలు పెట్టారని అన్నారు. ఎన్నికల సమయంలో కేకే మహేందర్‌రెడ్డి మున్సిపల్‌లో విలీనమైన గ్రామాలను గ్రామ పంచాయితీలు చేస్తానన్నాడని ముందుగానే కేటీఆర్ ముందుండాలని విలీన గ్రామాలను తిరిగి గ్రామ పంచాయతీలను చేయాలని మున్సిపల్‌లో తీర్మానం చేయించినంత మాత్రాన చిత్తశుద్ధిని చాటుకున్నట్లు కాదన్నారు. ఎన్నికల సమయంలో మేము హామీనిచ్చాం నేను ఇక్కడ ఓడిపోయి మా ప్రభుత్వం అధికారంలోకి ఉంది. దాన్ని నెరవేరుస్తామన్నారు. ఏడు గ్రామాలకు క్షమాపణ చెప్పకుండా చనిపోయిన కుటుంబాలను పరామర్శించకుండా కంటితుడుపు చర్యగా మున్సిపల్ తీర్మానం చేయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. సిరిసిల్ల మున్సిపల్‌లో జరిగిన అవినీతిపై కూడా విచారణ జరపాలని తీర్మానం చేస్తే మీ బండారం బయటపడేదని అన్నారు. మున్సిపల్‌లో ఏడు గ్రామాల విలీనం వెనక ఎటువంటి కుట్ర దాగుందో బహిర్గతం అయ్యేదన్నారు. కొందరు ఆటో యూనియన్‌లకు అధ్యక్షుడిగా వ్యవహరిస్తూ పుల్లలు పెట్టడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. సిరిసిల్లలో అర్హులైన వారి పొట్టలు కొట్టి అనర్హులకు డబుల బెడ్‌రూం ఇళ్లు ఇచ్చి అవినీతికి పాల్పడిన వారు మాకు సూచనలు చేయడం సిగ్గుచేటన్నారు. పవర్ లూమ్స్‌కు రూ. 49 కోట్ల కరెంట్ సబ్సిడీ రావాల్సి ఉండగా సెస్ నుంచి నోటీసులు వచ్చినా సబ్సిడీ ఎందుకు కట్టలేదో నన్ను విమర్శించిన వారు కేటీఆర్‌ను అడిగాల్సి ఉండేదని అన్నారు. తెలంగాణను దాదాపు రూ. 7లక్షల కోట్లు అప్పుల ఊబిలో నెట్టిన కేటీఆర్, కేటీఆర్ ఘనతేనని ఆరోపించారు. సమావేశంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, ప్రధాన కార్యదర్శి మ్యాన ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఖాజా, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, చేనేత సెల్ జిల్లా అధ్యక్షుడు గోనె ఎల్లప్ప, మాజీ కౌన్సిలర్ యెల్ల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య రామయ్య అక్షింతల శోభాయాత్ర

కోనరావుపేట, డిసెంబర్ 31 : కోనరావుపేట మండల కేంద్రంలో అయోధ్య రామయ్య అక్షింతల శోభాయాత్రను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు, మహిళలు కార్యక్రమంలో పాల్గొని స్వామివారి అక్షింతలతో శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెస్ వైస్ ఛైర్మన్ దేవరకొండ తిరుపతి, గొట్టె రామచంద్రం, పోకల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

బాస్కెట్ బాల్ క్రీడాకారిణికి సన్మానం

జగిత్యాల, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని విద్యానగర్ కాలనీకి చెందిన చెన్నాడి సత్తిరెడ్డి కుమార్తె శరణ్య అనే క్రీడాకారిణి ఇటీవల జరిగిన ఎస్‌జీఎఫ్ పోటీల్లో బాస్కెట్ బాల్ విభాగంలో రాష్ట్ర స్థాయికి టీంకు ఎంపిక కాగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి వేర్వేరు సందర్భాల్లో సన్మానించారు. పట్టణంలోని ఇందిరా భవన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో శరణ్యను జీవన్ రెడ్డి సత్కరించగా, పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ శాలువాతో సత్కరించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనడానికి ఎంపిక కావడం పట్ల శరణ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ మల్లికార్జున స్వామి కల్యాణోత్సవం

● పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

చందుర్తి, డిసెంబరు 31: చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలోని శ్రీ మోహినికుంట మల్లికార్జున స్వామి అలయంలో స్వామివారి కల్యాణోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా పూలతో అలంకరించిన ప్రత్యేక వేదికపై ఉత్సవమూర్తులను ఆసీనులను చేసి వంశపా రంపర్య అర్చకులు మూడపల్లి భద్రయ్యశర్మ పర్యవేక్షణలో శైవాగమ పండితులు కోమల్లపల్లి సంపత్ కుమార్ వేద మంత్రోచ్చరణలతో, శివనామ సంకీర్తనలతో కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కల్యాణోత్సవానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జడ్పీటీసీ సభ్యులు నాగం కుమార్, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, సెస్ మాజీ ఛైర్మన్ అల్లాడి రమేష్, సర్పంచ్ రాపల్లి గంగాధర్, నాయకులు మ్యాకల ఎల్లయ్య, చింతపంటి రామస్వామి, మరాఠి మల్లిక్, నాగం శ్రీనివాస్, పెరిక గంగరాజు, గంగాధర్ ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలనే పలు అంశాలపై తీర్మానం

● మున్సిపల్ ఛైర్ పర్సన్ జిందం కళాచక్రపాణి



మాట్లాడుతున్న ఛైర్ పర్సన్ కళా, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చక్రపాణి

సిరిసిల్ల టౌన్, డిసెంబరు 31: తెలంగాణ ప్రభుత్వాన్ని మున్సిపల్ సమావేశంలో నిందించలేదని, ఆరు గ్యారెంటీలు, ప్రజాపాలన దరఖాస్తులపై వార్డు ప్రజల సమస్యలను చర్చించి ప్రభుత్వం దృష్టికి తెసుకెళ్లాలని పలు అంశాలపై తీర్మానాలు ఆమోదించామని మున్సిపల్ ఛైర్ పర్సన్ జిందం కళాచక్రపాణి అన్నారు. ఆదివారం సిరిసిల్ల పట్టణం తెలంగాణ భవన్‌లో విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గం ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డిపై ఛైర్ పర్సన్, బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. ఈ సందర్భంగా ఛైర్ పర్సన్ మాట్లాడుతూ మున్సిపల్ సమావేశంలో ప్రభుత్వాన్ని కించపరిచే విధంగా మాట్లాడలేదన్నారు. కేకే మహేందర్‌రెడ్డి విలేకరుల సమావేశంలో ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సరికాదన్నారు. సిరిసిల్ల మున్సిపల్ ప్రథమ పౌరురాలుగా అడిగే హక్కు ఉందన్నారు. మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డుల్లో ప్రజలు ప్రజాపాలన దరఖాస్తులు చేసుకోవడంలో కొన్ని ఇబ్బందులు వస్తున్నందున వాటిని మున్సిపల్ పక్షాణ ప్రభుత్వానికి నివేదిక పంపించాలని భావించామన్నారు. సిరిసిల్ల మున్సిపల్ 15వ వార్డులో ప్రజాపాలన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు నూతన రేషన్ కార్డు, పింఛన్‌లపై ప్రజలు ఆందోళన చెందుతున్నారని తెలిపామన్నారు.

రాష్ట్రంలో అధికారం ఉందని కేకే మహేందర్‌రెడ్డి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతే బీఆర్ఎస్ పార్టీ ఊరుకోదని సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి హెచ్చరించారు. గెలిచిన తరువాత వెంటనే కొత్త రేషన్ కార్డులు ఇస్తామన్న ముఖ్యమంత్రి ప్రజాపాలనలో కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు లేవన్న ఆందోళనతో ఆరు గ్యారెంటీలపై మున్సిపల్ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. పట్టణంను అనుకున్న ఏడు గ్రామాలను విలీనం చేసుకొని సిరిసిల్ల రూపు రేఖలను మార్చాలన్న ఆలోచనతో విలీనం చేయడం జరిగిందన్నారు. విలీన గ్రామాలలో కేటీఆర్ ఎక్కడైనా స్థలాలను తీసుకొని ఆఫీసుగానీ ఫ్యాక్టరీ కట్టుకున్నాడా అన్ని ప్రశ్నించారు. పద్మశాలీలను కాపాడుకుంటామన్న కేకే మహేందర్‌రెడ్డి తక్షణమే ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్లి బిల్లులు చెల్లించే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్ , బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి మ్యాన రవి, ఉపాధ్యక్షుడు ఎండీ సత్తార్, మహిళా పట్టణ అధ్యక్షురాలు బత్తుల వనజ, సెస్ డైరెక్టర్ దార్నం లక్ష్మీనారాయణ, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

● ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



కొలనూరులో గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఆది శ్రీనివాస్



రుద్రంగిలో ప్రెస్‌క్లబ్ కార్యవర్గ సభ్యుల సన్మానం

కోనరావుపేట, డిసెంబర్ 31 : కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. కోనరావుపేట మండలం కొలనూరు గొల్లపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ఆదివారం ప్రారంభించి మాట్లాడారు. పేదల అభివృద్ధి కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను ఖచ్చితంగా నెరవేరుస్తుందని అన్నారు. ప్రజలు ఎలాంటి అపోహలకు లోనుకావద్దని అన్నారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మెరుగు శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పి ఛైర్ పర్సన్ అరుణ రాఘవరెడ్డి, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు చేపూరి గంగాధర్, కచ్చకాయల ఎల్లయ్య, మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, సర్పంచ్ బొజ్జ వసంత, ఎంపిటిసి ప్రవీణ్, గొట్టే రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

చందుర్తి: చందుర్తి మండలం సనుగుల గ్రామంలో గోవిందరాజుల స్వామి ఆలయంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్థులు ఎమ్మెల్యేను పూలమాల, శాలువాలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆయన వెంట జడ్పీటీసీ సభ్యుడు నాగం కుమార్, మాజీ జడ్పీటీసీ పొద్దుపొడుపు లింగారెడ్డి, నాయకులు అమరేందర్ రెడ్డి, శ్రీనివాస్, నాగిరెడ్డి తదితరులు ఉన్నారు.

రుద్రంగి: రుద్రంగి ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం అధ్యక్షులు నంద్యాడపు అంజయ్య, ఉపాధ్యక్షులు పోగుల మోహన్, ప్రధాన కార్యదర్శి కుర్మచలం సత్యనారాయణ, కోశాధికారి తుమ్మనపల్లి శ్రీనివాస్‌లను ఆదివారం రుద్రంగి మండల కేంద్రంలో ఆయ్యప్ప ఆలయం వద్ద కార్యవర్గ సభ్యులను శాలువలతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సర్పంచ్ తర్రె ప్రభలత మనోహర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్రం గంగనర్సయ్య ప్రెస్‌క్లబ్ కార్యవర్గాన్ని శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు ఎలిగేటి సూర్య కిరణ్, దేశవేణి దర్శేందర్, బింగిశెట్టి వేంకటేష్, సుడిగెపు పర్శరాములు, ఎలిగేటి ప్రదీప్, పడాల రమణ, పత్తిపాక నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

● రుద్రంగి మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి నర్సింహాస్వామి వారిని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదివారం దర్శించుకున్నారు. ముందుగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఆది శ్రీనివాస్‌కు స్వాగతం పలికారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఛైర్మన్ కొమిరె శంకర్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను శాలువతో సత్కరించి స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం పక్కనే ఉన్న ఆయ్యప్ప ఆలయంలో ఆయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తర్రె ప్రభలత మనోహర్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సామ మోహన్‌రెడ్డి, ఓబిసి సెల్ మండల అధ్యక్షులు గండి నారాయణ, డీసీఈ కార్యదర్శులు చెలుకల తిరుపతి, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పల్లి గంగాధర్, గంగమల్లయ్య, తర్రె లింగం, ఇప్ప మహేష్, మాడిశెట్టి అభిలాష్, గందం మనోజ్, స్వర్గం పరంధాములు, సిరికొండ రవి, సూర యాదయ్య, అట్టపల్లి మల్లేశం, దర్న మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి క్రికెట్ పోటీలో వీఎండీ లెవన్ విజేత



కప్‌ను అందుకుంటున్న విజేత జట్టు వీఎండీ లెవన్

సిరిసిల్ల టౌన్, డిసెంబర్ 31: రాజన్న సిరిసిల్ల జిల్లా స్థాయి క్రికెట్ పోటీలలో వీఎండీ(వేములవాడ)లెవన్ జట్టు విజేతగా నిలిచింది. సిరిసిల్ల ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు 15 రోజులుగా జరుగుతున్నాయి. ఆదివారం జిల్లా స్థాయి క్రికెట్ ఫైనల్స్ పోటీలను కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గం ఇన్‌ఛార్జి కేకే మహేందరెడ్డి ప్రారంభించారు. జిల్లా స్థాయి క్రికెట్ ఫైనల్స్‌లో వీఎండీ లెవన్ జట్టు అనిల్ లెవన్(బీవైనగర్, సిరిసిల్ల)జట్లు తలబడ్డాయి. ఇరు జట్ల మధ్య పోరు ఆసక్తిగా సాగి చివరికి అనిల్ లెవన్(బీవైనగర్, సిరిసిల్ల)జట్టుపై వీఎండీ లెవన్ జట్టు విజేతగా నిలిచింది. విజేత జట్టు వీఎండీ లెవన్‌కు కప్‌తో పాటు నగదు. రూ 20వేలు, రన్నరప్‌గా నిలిచిన అనిల్ లెవన్(బీవైనగర్, సిరిసిల్ల)జట్టుకు కప్‌తో పాటు నగదు రూ. 10 వేలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు సిరిసిల్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు, జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండీ కలీం, జిల్లా క్రికెట్ అసోసియేషన్ సభ్యుడు పూర్మాణి లింగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు చొటపల్లి వేణుగోపాల్, వసుల కృష్ణ, సిరిసిల్ల పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గోలి వెంకట రమణ, క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు ఎస్‌కే మోసిన్, దూస రాహుల్ ఉన్నారు.

పశువైద్యం అందక రైతుల ఇబ్బందులు

● ఇల్లంతకుంట ఆసుపత్రిలో సిబ్బంది నిల్



ఇల్లంతకుంటలోని పశువైద్యశాల

ఇల్లంతకుంట, డిసెంబరు 31: పశువులు అస్వస్థతకు గురయినప్పుడు సరైన వైద్యం అందకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. మండలంలో ఇల్లంతకుంట, గాలిపెల్లి గ్రామాలలో పశువైద్యశాలలు కొనసాగుతున్నాయి. ఇల్లంతకుంట పశువైద్యశాల పరిధిలో 26 గ్రామపంచాయతీలు. గాలిపెల్లి పశువైద్యశాల పరిధిలో 7 గ్రామపంచాయతీలు ఉంటాయి. ఇల్లంతకుంటలోని పశువైద్యశాలలో పశువైద్యాధికారి, పశువైద్య సహాయకుడు, ఆఫీస్ సబార్డినేట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. గాలిపెల్లి పశువైద్యశాలలో లైవ్‌స్టాక్ అసిస్టెంట్ పోస్టు ఖాళీగా ఉంది. ఇల్లంతకుంట ఆసుపత్రికి గాలిపెల్లి పశువైద్యాధికారి సతీష్‌ను ఇన్‌ఛార్జిగా నియమించారు. ఇల్లంతకుంట ఆసుపత్రిని ఉదయం తెరిచేవారే లేకపోవడంతో జిల్లా అధికారుల దృష్టికి తేవడంతో సిరిసిల్ల నుంచి ఆఫీస్‌సబార్డినేట్‌ను డిప్యుటేషన్‌పై పంపించారు. ఇల్లంతకుంట ఆసుపత్రి పరిధిలో 12 వేల పశువులు, 43 వేల గొర్రెలు, మేకలతో పాటు పెరటికోళ్లు ఉన్నాయి. వీటన్నింటికీ వైద్యం అందించే అధికారులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని కందికట్కూర్, రేపాక, పెద్దలింగాపూర్ గ్రామాలలో పశువైద్యశాలలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు పంపినా ఇంత వరకు మంజూరు కాలేదు. ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా స్పందించి పశువైద్యశాలలను పెంచడంతో పాటు పూర్తిస్థాయి అధికారులను నియమించాలని రైతులు కోరుచున్నారు.

గోపాలమిత్రలకు అందని వేతనాలు

పశువులకు ప్రాథమిక వైద్యం అందించడానికి నియమించిన గోపాలమిత్రలు మండలంలో నలుగురు ఉన్నారు. వీరికి గత ఎనిమిది నెలలుగా వేతనాలు రావడం లేదు. అంతేకాకుండా ప్రతి నెల సెమన్ కొనుగోలు చేయడానికి స్వంతంగా డబ్బులు చెల్లించవలసి వస్తోందని గోపాలమిత్రలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేతనాలు రాకపోవడంతో కుటుంబాలు గడువడానికి ఇబ్బందులు పడుతున్నామని ఇప్పటికైనా వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

జీఎస్‌టీ నెపంతో ప్రజలపై భారం

● ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి

జగిత్యాల, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం పన్నుల సరళీకరణ నెపంతో జీఎస్‌టీ రూపంలో పరోక్షంగా వినియోగదారులపై పన్నుల భారం మోపుతుందని ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఇందిరా భవన్‌లో చాంబర్ కామర్స్ ఆధ్వ ర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్లను ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మా ట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలపై పన్నుల భారం త గ్గించాలని, చిరు వ్యాపారులకు ప్రోత్సహం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి వినియోగదారులకు వా రధులుగా వ్యాపారులుంటున్నారన్నారు.

క్రూడాయిల్ ధర బ్యారెల్‌కు 105 డాలర్లున్న సమయంలో లీటరు డీజిల్ రూ. 50, పెట్రోలు రూ.70 ఉన్నదని, ప్రస్తుతం క్రూడాయిల్ ధర 85 డాలర్లు ఉంటే డీజిల్ ధర రూ. 100, పెట్రోలు ధర రూ. 110 ఉ న్నదన్నారు. ప్రభుత్వం విధించే పన్నులు సరళీకృతంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కంటాల శ్రీనివాస్, పలువురు కార్యవర్గ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.